

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు 8

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట




## యూరియా, ఎరువులను పారదర్శకంగా అందించాలన్నదే లక్ష్యం

### ఫర్టిలైజర్స్ ,యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రైతులకు అవసరమైన యూరియా ,ఎరువులు సమయానికి, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఫర్టిలైజర్స్ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలో "మన గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ" లో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకుని, నేరుగా సమీప డీలర్ వద్ద పొందే సౌకర్యం కల్పించబడిందని కలెక్టర్ తెలిపారు. ఇకపై ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం ఉండదని, ఎరువుల అక్రమ నిల్వలు, దళారుల బెడద తగ్గుతుందని చెప్పారు. యాప్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా యూరియా సరఫరా ,పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, ప్రతి రైతుకు న్యాయంగా ఎరువులు అందుతాయని స్పష్టం చేశారు. రైతులు తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆధార్, భూమి వివరాలతో ఎరువులకై నమోదు చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ అధికారులు, డీలర్లు రైతులకుయాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

డిజిటల్ వ్యవస్థల ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు జిల్లా ,మండల స్థాయి లో ఎంత యూరియా డీలర్ల దగ్గర ఉన్నదో ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు. ఇది శాస్త్రీయమైన యాప్ అని, ఒక రైతుకు ఉన్న 5ఎకరాల వ్యవసాయంలో ఎంతవరకు యూరియా అవసరామో ఈ యాప్ ద్వారా ఇస్తారన్నారు. ఈ యాప్ నిపుణులు తయారు చేశారని, చిన్న చిన్న మార్పు చేర్పులు అవసరమైనా, లేదా రైతులకు ఏమైనా సమస్యలుంటే ఏవో లేదా జెడిఏ దృష్టికి తీసుకురావాలనికోరారు. ఈ యాప్ వల్ల బోగస్ కంపెనీలు లేకుండా, బ్లాక్ మార్కెట్ జరగకుండా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ ఆప్ పట్ల రైతులు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, వ్యవసాయ శాఖ మంచి అడుగు వేసిందని, అవసరమైతే రెవిన్యూ సిబ్బంది ని ఉపయోగించుకుంటామని తెలిపారు. ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ని రైతులు ఉపయోగించుకొని రాష్ట్రంలో నల్లగొండ నెంబర్ వన్ స్థానాన్ని పొం దే విధంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరు శ్రీనివాస్,పిఏసిఎస్‌డైరెక్టర్ సంపత్‌రెడ్డి డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణకు, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మీడియా సమావేశం మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షాసమావేశం జిల్లా కలెక్టర్ హనుమంతరావు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈచర్యలను తీసుకోవడంలో అన్నిశాఖల మధ్య సమన్వయం అవసరమని,ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదే శాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి,నేషనల్ హైవే,అలాగే ఇతర శాఖలు పూర్తి (మిగతా వార్త 2వ పేజీలో)

## ఆర్థిక హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రి పాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో జిల్లా బ్యాంకర్లు, ఖాతాదారులతో అన్ క్లైమెడ్ ఖాతాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు ,ఫిక్స్‌డ్ డిపాజిట్లు ,రికరింగ్ డిపాజిట్లు, షేర్లపై వచ్చే డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఇన్సూరెన్స్ పాలసీల మెచ్యూరిటీలు, డెత్ క్లైమ్‌లు, పోస్టాఫీస్ పథకాలు తదితర ఆర్థిక ప్రయోజనాలు చాలా చోట్ల సరైన సమాచారం లేకపోవడం వల్ల క్లైమ్ చేయకుండా మిగిలిపోతున్నాయని అన్నారు .ప్రజలు తమ పేరుపై ఉన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు, మర్చిపోయిన ఖాతాలు, నిలిచిపోయిన డివిడెండ్లు వంటి అంశాలపై తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పారు. కొందరు ఖాతాదారులు చిరునామా మార్పు, ఫోన్ నంబర్ మార్పు, నామినేషన్ లేకపోవడం, కేవైసీ పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో తమ సొంత డబ్బును పొందలేకపోతున్నారని, (మిగతా వార్త 2వ పేజీలో)

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత ప్రమాణాలు పాటింటం ద్వారా ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నవారణ,జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ కమిషనర్ వికాస్ రాజ్ లతో కలిసి రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లు, రవాణా శాఖ, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అధికారులతో విడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్, రవాణా, రెవిన్యూ, ఆర్అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయం చేసుకుంటూ జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అలాగే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 26% మరణాలు, 9% ప్రమాదాలను తగ్గించడం జరిగిందని వచ్చే సంవత్సరానికి సంబంధించి అన్ని శాఖలను సమన్వయము చేసుకుంటూ కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామని కలెక్టర్ మంత్రికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఇట్టి సమస్యను పరిష్కరించే దిశగా 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వకూడదని అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థులకు, యువకులు తెలియజేసేలా పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టీసీ బస్సులు,లారీలు రోడ్డుపై ఆపకుండా ప్రక్కన ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ,పోలీస్,రెవెన్యూ, ఆర్ అండ్ బి, హెల్త్, ఇం డస్ట్రియల్, పంచాయతీరాజ్ ఇంజనీర్, వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ లాంటి శాఖలు తమ కార్యచరణ ప్రణాళికను వచ్చే సోమవారం నాటికి అందించాలని ఆదేశించారు. మాసోత్సవాల్లో భాగంగా పాఠశాలలో, రెసిడెన్షియల్ స్కూల్లలో వ్యాచరచన పోటీలు,రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలని అలాగే పిల్లలకు రోడ్లు ఏ విధంగా దాటాలో అవగాహన కల్పించాలని ఆర్టీసీ బస్టాండ్లలో వారంకు ఒక కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత పై ప్రజలకు, డ్రైవర్లకు అవగాహన కల్పించాలని బైకు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, షీట్ బెల్ట్ ధరించేలా ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే అధికారులు, అలాగే కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని,వారం రోజులు మాత్రమే గడువు ఇవ్వటం జరుగుతుందని తర్వాత ఎవరైనా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోతే వారి వాహనాలను కలెక్టరేట్లోకి అనుమతించేది లేదని హెచ్చరించారు. మండల స్థాయి లో తహసీల్దార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమా దాలపై కమిటీ ఏర్పాటు చేసి బ్లాక్ స్పాట్స్ గుర్తించి సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్లాక్ స్పాట్ ల దగ్గర ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉండేలా (మిగతా వార్త 2వ పేజీలో)



# వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలి



**నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ః** నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదానంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ప్రీమియర్ లీగ్-6 క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అందజేశారు.మొదటి, బహుమతి,ద్వితీయ బహుమతి సాధించిన క్రీడాకారులకు నగదు చెక్కుతోపాటు,ట్రోఫీలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంటును రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో నిర్వహించి, గ్రామీణ ప్రాంతాలలో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున సహకరిస్తామని అన్నారు.నల్గొండ జిల్లా కేంద్రంలో క్రికెట్ ఫుట్బాల్ లాంటి ఆటలు ఆడడానికి పది ఎకరాల స్థలంలో నూతన హంగులతో స్టేడియం ఏర్పాటు చేసుకొని సామర్థ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేసుకోవాలని సూచించారు.నూతన స్టేడియం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.వయసు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని,క్రీడలు ఆడటం వల్ల శారీరక సామర్థ్యం మెరుగవుతుందని అన్నారు.ఈ మైదానంలో క్రికెట్ ఆటను చూస్తుంటే చిన్ననాటి మేము ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని,ప్రతి ఒక్కరికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని చెప్పారు.ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,ఎస్పీ శరత్చంద్ర పవార్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు, పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి ఏర్పాటు చేయాలనిసూచించారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టం గా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలుచేయాలన్నారు. అవసరమైన చోట్ల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏసీపి లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి, జిల్లా రోడ్లు భవనాల అధికారి సరిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం



**రామన్నపేట మేజర్ న్యూస్:**మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి పథకంగా మార్చే బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామీణ పేదలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని జీ-రామ్-జీ గా పేరు మార్చి రాష్ట్రాల వాటా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక తోడ్పాటున అందిస్తున్న ముఖ్యమైన పేదల చట్టాన్ని నేరుగారిచే విధంగా బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈరోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపుతున్నారని అన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించారు. ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం కూడా ఇవ్వలేదు. సెలెక్ట్ కమిటీకి పంపాలన డిమాండ్ ను తిరస్కరించారు. ఇది పూర్తిగా నియంతృత్వ పద్ధతిలో చట్ట నిర్మాణం చేసినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గౌరిగి సోములు, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,తొలుపునూరి శ్రీనివాస్, గంటపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్,ఉప సర్పంచ్ ముక్కముల మల్లేష్,మేడి ముకుందం,అప్పం సురేందర్, బావండ్లపల్లి సత్యం,గంటెపాక శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ః** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని పి.ఎం.శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం విద్యార్థుల కోలాహలంతో సందడిగా మారింది.విద్యార్థుల జ్ఞాపకశక్తిని,ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించేందుకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో క్విజ్ మరియు స్పెల్ బీ పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో విద్యార్థులు వివిధ బృందాలుగా విడిపోయి పోటీపడ్డారు.క్విజ్ పోటీలో జనరల్ నాలెడ్జ్,సైన్స్,గణితానికి సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు వేగంగా సమాధానాలు ఇచ్చి అందరినీ ఆశ్చర్య పరిచారు.స్పెల్ బీ పోటీలో కఠినమైన ఆంగ్ల పదాలను అనర్గళంగా ఉచ్చరించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థు లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకటరమణ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల చైర్మన్ చెరుకుపల్లి నాగమణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే పోటీ ప్రపంచానికి సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్య్ర కమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, నరసింహారావు, వెంకన్న, రేణుక, సంధ్య, విజయ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చెరుకుపల్లి నాగమణి పాల్గొన్నారు.

## గణిత ప్రతిభా పోటీ పరీక్షలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** తెలంగాణ గణితఫోరం సూర్యాపేట జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రఖ్యాత భారతీయ గణితశాస్త్రవేత్త "శ్రీనివాస రామానుజన్" జయంతి సందర్భంగా శనివారం మండలస్థాయి గణిత ప్రతిభాపోటీ పరీక్షలను నేరేడుచర్ల హైస్కూల్లో నిర్వహించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ బాల్యంనుండే గణితమునందు మక్కువ పెంచుకొని గణితశాస్త్రవేత్తగా ఎదిగి "గణితమేధావి"గా పేరుపొందారని అన్నారు. విద్యార్థులు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని గణితంలో రాణించాలని కోరారు. ప్రతిభాపోటీపరీక్షలో ఇంగ్లీష్ మీడియంనుండి ప్రథమస్థానం ఓ.పూజిత్ రెడ్డి జడ్పిహెచ్ఎస్ దిర్శించర్ల,ద్వితీయస్థానం టి. రోహన్ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల, సిహెచ్ సౌమ్య జడ్పీహెచ్ఎస్ దాచారం గెలుచుకోగా తెలుగుమీడియం నుండి ప్రథమస్థానం పి.వీర లక్ష్మణ్ జెడ్పిహెచ్ఎస్ మేడారం, ద్వితీయస్థానం కె. నతన్య జడ్పిహెచ్ఎస్ చింతకుంట్ల గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో గణితోపాధ్యాయులు కట్టా వెంకటేశ్వరరావు, కొణతం వెంకట ఒడ్డి, అన్నపూర్ణ, టిఎల్ నరసింహారావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, డి.శ్రీనివాస్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహ దారుల నుండి అనుసంధానం అయ్యే మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచిం చారు. అన్ని జాతీయ రహదా రులపై బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు తగిన చర్యల ు తీసుకోవాలని సూచించారు.పోలీస్ అలాగే రవాణా శాఖ అధికారులు లారీ డ్రైవర్లతో, స్కూల్ బస్ డ్రైవర్లతో సమావేశం నిర్వ హించి వాహనాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండేలా చూడాలని అలాగే ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.డ్రైవర్లకు హెల్త్ క్యాంపు లు నిర్వహించి టి బి లాంటి అన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం తోపాటు మందులు ఇవ్వాలని అన్నారు.మున్సిపాలిటీలో స్కూల్ జోన్ లాంటి ప్రాంతాలలో ఆటోలు,రిక్షాలు, క్యాబ్ డ్రైవర్లకు నెమ్మిదిగా వెళ్లేలా మున్సిపల్ కమిషనర్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సాండ్ టాక్సీ, మైనింగ్ వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఉంటేనే రేడియం స్టికర్ అతికించాలని, పరిశ్రమలకు చెందిన వాహనాల డ్రైవర్లకు సరిపడే నిద్ర ఉండేలా డ్యూటీ లు ఇచ్చేవిధంగా యాజమాన్యం తో మాట్లాడితో చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలకి గురైన వారికి తక్షణమే చికిత్స అందించేందుకు 1.50 లక్షల రూపాయలు వారం రోజుల్లో సంబంధిత హాస్పిటల్ కు అందజేస్తుంది కాబట్టి రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులకు వెంటనే చికిత్స చేయాలని హాస్పిటల్ యాజమాన్యులను కోరారు రాత్రి పూట పశువులు, కుక్కలు రోడ్లపై సంచరించడం తో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు తగ్గిన చర్యలు తీసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ఏమైనా ప్రమాదాలు జరిగితే వారికి ప్రథమ చికిత్స చేసి హాస్పిటల్ కు తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న భద్రత ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించి ప్రాణాలను కాపాడినవారిమి అవుతామని ఇట్టి విషయాన్ని అధికారులు సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు కృషి చేయా లని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా ఎస్పీ కే నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, పశుసంవర్ధన అధికారి శ్రీనివాసరావు, ఇండస్ట్రియల్ జిఎం సీతారాం,వెల్ఫేర్ అధికారులు శంకర్ నరసింహారావు వెల్ఫేర్ అధికారులు శంకర్, నరసింహారావు, దయానందరాణి, డీఈవో అశోక్ హాజరైనారు.

## ఆర్థిక హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



ఈ నేపథ్యంలోప్రతి ఖాతాదారు తన బ్యాంకు ఖాతా వివరాలు అప్డేట్ చేసుకోవాలని,నామినీని తప్పనిసరిగా నమోదు చేయాలని,షేర్లు, మ్యూచువల్ ఫండ్లకు సంబంధించి డీమ్యాట్ ఖాతా వివరాలు సరైనవిగా ఉంచాలని,బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇన్సూరెన్స్ సంస్థలు, పెట్టుబడి సంస్థలు గ్రామీణ ప్రాంతాల వరకు ఆర్థిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఆన్ క్లైమెడ్ డబ్బును క్లైమ్ చేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని,ఇందుకు అవసరమైన పత్రాలు, ఆన్లైన్, ఆఫ్లైన్ మార్గాలపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు.ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, కార్మికులు, రైతులు వంటి వర్గాలకు తమ పేరుపై ఉన్న పొదుపులు, పెట్టుబడులు, బీమా లాభాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్సీ ,ఎస్టీ, బీసీల విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందించడంలో నల్గొండ జిల్లా మొదటి స్థానం లోకి రావడానికి బ్యాంకర్ల కృషి అభినందనీయమన్నారు. ఒక్క నల్గొండ జిల్లా బ్యాంకుల లోనే 66 కోట్ల రూపాయల ఆన్ క్లైమెడ్ నిధులు ఉంటే, భారతదేశ మొత్తం అన్ని బ్యాంకుల్లో కలిసి సుమారు 2500 కోట్లు రూపాయల ఆన్ క్లైమెడ్ నిధులు ఉంటాయని, వాటిని వినియోగించుకోవాలనిచెప్పారు. "మీ డబ్బు మీ సొంతం" చేసుకోవాలని, దీనిపై బ్యాంక్ అధికారులు ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని, ప్రసార మాధ్యమాల ద్వారా మీడియా ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు.సైబర్ నేరగాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఒక ఖాతాదారునికి సంబంధించి 18 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడినందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రం ,ప్రకాశం బజార్ లోని ఎస్బిఐ మేనేజర్ మైత్రిని అభినందించి జ్ఞాపిక అందజేశారు. అలాగే మర్చిపోయిన తన అన్క్లైమ్డ్ ఖాతాలో ఉండిపోయి తిరిగి పొందిన ఖాతాదారునికి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జిఎం ఎంజీ సుప్రభాత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజకుమార్, ఎస్బిఐ ఆర్ఎం శివకృష్ణ , టి జి బిఆర్ ఎం విజయ్ కుమార్ , నాబార్డిపిఎం వినయ్ , ఎల్డిఎం శ్రామిక్ పాల్గొన్నారు.

# భువనగిరి పోలీస్ స్టేషన్‌లో శాంతి సమావేశం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా అన్ని మతస్తులతో కలిసి శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసి క్రిస్మస్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునే విధంగా సలహాలు, సూచనలు స్వీకరించారు .ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ భువనగిరి పట్టణము మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తుందని, పట్టణంలో అన్ని మతాలవారు తమ తమ పండగలను కలిసిమెలిసి ఇతర మతాల వారిని కూడా గౌరవించుకుంటూ శాంతియుతంగా జరుపుకుంటారని వారు ఈ సందర్భం గా తెలియజేశారు.ఈ ఆనవాయితీని భవిష్యత్తులో కూడా కొనసాగించి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని వారు ఈ సందర్భంగా అన్నారు. శాంతి మార్గమే ప్రగతికి మూలమని ప్రతి ఒక్క మతము కూడా ఇదే బోధిస్తుందని శాంతి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వారు ఇ సందర్భంగా అన్నారు . క్రిస్మస్ పండుగ సందర్భంగా పోలీస్ శాఖ వారి నుండి చర్చిల దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ నుండి ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నామని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని వారు క్రైస్తవ సంఘ నాయకులకు కోరారు . చట్టాన్ని గౌరవిస్తూ శాంతి భద్రతలను కాపాడడానికి ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని శాంతియుత వాతావరణాన్ని నిలుపుకోవడానికి ప్రజల సహకారం ఎంతైనా అవసరం ఉంటుందని అందరి సహకారంతోటే ఇది సాధ్యమైతుందని వారు సందర్భంగా అన్నారు. ఎం జె ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాష మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ప్రతి ఒక్కరూ తమతమ మత ఆచారాలను పాటిస్తూ ఇతర మతాలవారిని కూడా గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకుంటారని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ వారికి కోరారు. ఈ సమావేశంలో మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, కోశాధికారి బైరపక సీరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రషీద్, ముస్లిం మత పెద్దలు ఇగ్బాల్ చౌదరి, కాజం అహ్మద్, మొహమ్మద్ షరీఫ్, క్రైస్తవ సంఘం కాపరులు రె.వ.జాన్సన్, కె.జులియస్, జి.ఆనందరావు, యాసిన్ పాల్ సంఘ పెద్దలు కె. దేవా ప్రసాద్,ఎం జులియస్, బట్టు ప్రేమ్ కుమార్, బొట్టు కిరణ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం,ఉడుత భాస్కర్, పాల్గొన్నారు

## ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ కృష్ణా నాయక్..



**నూతనకల్, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ అమలు చేసి చూపించాడు మండల పరిధిలోని బక్క హేమ్లా తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్. ఎన్ని కల సమయంలో గ్రామ ప్రజలకుగల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చాడు. అదే మాట ప్రకారం సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయక ముందే త్రాగునీటి సమస్యను తొలగించడానికి అపర భగీరథుడై తన సొంత నిధులతో బోరు వేయించి మాట నిలబెట్టుకున్నాడు. ప్రజా^సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తమ బాధ్యతను గుర్తించి పని చేస్తారని మరోసారి నిరూపించారని గ్రామస్తులు వారిని ప్రశంసించారు.తమ దాహార్తిని తీర్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సైని సన్మానించిన నూతన సర్పంచ్



**మోటకొండూరు, మేజర్ న్యూస్:** మోటాకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కొప్పుల వెంకట్ రెడ్డి శనివారం స్థానిక ఎస్సై డి.అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఎస్సై నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కొండ పంచాక్షరి, తుమ్మల సంపత్ రెడ్డి, గుడ్డేటి రమేష్ అనుష, కీసరి మనీ, కొప్పుల సుభద్ర, గ్రామస్తులు కొప్పుల మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం



**కోదాడ, మేజర్ న్యూస్:** విశ్రాంత ఉద్యోగులు సమాజంలో ఉన్నత స్థానంలో గౌరవంగా జీవించేందుకు నకారా చేసిన కృషి చిరస్మరణీయమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అన్నారు. పెంచినర్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అన్నకార జయంతిని పురస్కరించుకొని శనివారం జాతీయ శనివారంపెన్షనర్ల దినోత్సవంను కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ పెన్షన్ బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులు పెన్షన్ లేకపోవడం సరి కాదని భావించి తన బాధ్యతగా కర్తవ్యం గా న్యాయస్థానానికి వెళ్లి పెన్షన్ తీసుకువచ్చేందుకు నకారా ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లకు ప్రాధాన్యత తగ్గించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాల నుండి నా పెన్షనర్లతో పాటు సంఘ భవనానికి సంఘ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేసిన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్ రావు, హమీద్ ఖాన్, విద్యాసాగర్ రఘువర ప్రసాద్, వీరబాబు, హాజీ నాయక్, ఎస్ దాని, భ్రమరాంబ, శోభ, అమృత రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బండ సోమ వారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన కటిక జంగయ్య యాదవ్ నా విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు నన్ను గెలిపిం చినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు

## గ్రామాలను అభివృద్ధి చేయాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికైన భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధి లోని దామరచర్ల మండలం గాంధీనగర్, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల,మిర్యాల గూడ మండలంవాటర్ ట్యాంక్ తండ,భల్లునాయక్ తండ,లకు చెందిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందగా నూతనంగాఎన్నికైనప్రజాప్రతినిధులకు ఆయన శాలువా కప్పి ఘనంగాసత్కరించిఅభినందనలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయ కులుదుర్గంపూడినారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, ఆంగోతు హాతిరాం నాయక్ ,ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి ,కుర్ర శ్రీను నాయక్, సైదిరెడ్డి, కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయక్ , మాలావత్ రవీందర్ నాయక్ పెరుమాళ్ళ శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు,ధనావత్ ప్రకాష్ నాయక్, కనిగిరి శ్రీనివాస్, ఊట్కూరి లింగారెడ్డి,సచిన్ నాయక్, రమావత్ వినోద్ నాయక్, గుండా సీతా రాములు ,రమేష్ నాయక్, అనిల్ నాయక్, బుజ్జి బాబు నాయక్, గూగులోతు కిషన్ నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకుడు పాల్వాయి విజయ్ తండ్రి ముత్తయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మాతంగి ఎల్లయ్య, నూతన ఉప సర్పంచ్ పాల్వాయి నాగేష్,కట్ట శ్రీనివాస్ రెడ్డి,పాల్వాయి ఎల్లయ్య, గంగాదారి పిచ్చయ్య,మిరియాలఎల్లయ్య,చిరంజీవి,సతీష్, వెంకటాచారి, సురేష్ ,సైదులు,గిరి, వినోదు,నాగరాజు,అజయ్,దినేష్, మహేష్,గణేష్ పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మహా అన్న ప్రసాదం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో అమావాస్య రోజును పురస్కరించుకొని స్వామివారికి వారిప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ఆ స్వామివారి మహా నైవేద్యం భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహించినవారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి అన్న ప్రసాదం కార్యాలయం నిర్మాణ దాతలు ప్రారంభకులు శ్రీమతి గడగోజు యాదమ్మ శంకరయ్య గారు. ఈరోజు అన్న ప్రసాదం దాతలుగా ఉన్నారు. నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గానూతనగా ఎన్నికైన జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం వ్యవస్థాపకులు పెందోట సోము. చైర్మన్ చోల్లేటి బ్రహ్మాచారి. వైస్ చైర్మన్ రమేష్. శాలువాతో చిరు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాంగ కర్త వాస్తు జ్యోతిష్యులు బ్రహ్మశ్రీ తాండూరి దత్తాత్రేయ ఆచార్యులు. నాగార్జున. సత్యనారాయణ చార్యులు. దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత చార్యులు.గారిచే వేద ఆశీర్వాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు ఉండాలని శ్రీ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అన్నప్రసాదం కార్యక్రమం ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి కోరారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి కళ్యాణం

**యాదగిరి గుట్ట మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా, ఈ దేవస్థానం సనాతన ధర్మంయొక్క మహత్తును, హిందూ ఆచారాలు-సంప్రదాయాలను, భక్తి తత్వాన్ని ప్రజలలో మరింత లోతుగానాటేందుకు లక్ష్యంగా పెట్టుకొని, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రచార రథం ద్వారా వివిధ గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తోంది. ఈ ప్రచార రథం ద్వారా శ్రీ స్వామి వారి విశిష్టత, ధార్మిక సందేశాలు, భక్తి గీతాలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో ధార్మిక చైతన్యం పెంపొందించబడుతోంది. ఈ క్రమంలో, శనివారం రోజు భూపాలపల్లిలో ఈ దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది. వేదోక్త విధానాలు, ఆగమ శాస్త్రోక్త నియమాలను అనుసరించి, మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛారణలు, సంప్రదాయ ఆచారాలతో ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భూపాలపల్లి పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి దివ్య దర్శనం చేసుకొని, కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి అపార కృపాశీస్సులను పొందారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయ డంతో పాటు, కార్యక్రమం ప్రశాంతంగా,సక్రమంగా నిర్వహించబడింది. ఈ దేవస్థానానికి చెందిన అర్చక స్వాములు, వేద పండితులు మరియు సిబ్బంది సమన్వయంతో, శాస్త్రోక్తంగా,అత్యంత వైభవంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. ఇట్టి కళ్యాణ నిర్వహణకు ఈ దేవస్థానము ద్వారా పి. నవీన్, సహాయ కార్యనిర్వహనధికారి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి



శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐఎఎస్, ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరై స్వామి వారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, భూపాలపల్లిలో జరుగుచున్న శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవమునకు సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీ రాజేశ్వర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు. మరియు ఇట్టి కార్యక్రమములో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంపై స్థానిక భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ దేవస్థానం చేపడుతున్న ధార్మిక సేవలను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరిన్ని ప్రాంతాలలో ప్రచార రథం ద్వారా స్వామి వారి కళ్యాణాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవోఎస్. వెంకట్ రావు తెలియజేశారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** అమలుకు సాధ్యం కానీ 420 హామీలను ఇచ్చి అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం గ్రామ పంచాయతీ ఎన్నికలలో తేటతెల్లామైందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కొలనుపాక వాసుదేవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటకం పిచ్చయ్య తమ అనుచరులతో కలిసి గ్రామపంచాయతీ సర్పంచ్ సర్నాల నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నియో జక వర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నాయకత్వంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. పార్టీలో చేరిననాయకులకు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గులాబీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రానున్న ఎంపిటిసి జడ్పిటిసి సహకార సంఘాల ఎన్నికలలో అబద్ధపు వాగ్దానాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీని బొందపెట్టి బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ నాయ కులకు బుద్ధి చెప్పారని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌనిక శ్రీను బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కేతేపల్లి కొండల్ నాయకులు కొండేటి వెంకన్న గంటెకంప డాకయ్య చిరంజీవి శంకర్‌మహేష్ గణేష్ తేజ సైదులు పాల్గొన్నారు.

## ఈనెల 22న హుండీ లెక్కింపు

కనగల్, మేజర్ న్యూస్ః మండలంలోని ధర్వేశిపురం పురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 22న నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## రైతులు మొబైల్ యాప్ ద్వారా యూరియా పొందాలి

గుండాల, మేజర్ న్యూస్ః



గుండాల మండలంలోని రైతులు యూరియా కోసం బార్లు తీరి ఇబ్బందులు పడకుండా కొత్తగా వచ్చిన మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని గుండాల తాసిల్దార్ ఎస్ హరి కృష్ణ అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ యూరియాకోసం రైతులు ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల చుట్టూ రైతులు క్యూల్లో నిలబడి పడుతున్న ఇబ్బందులకు ప్రభుత్వం ముగింపు పలకాలని నిర్ణయిం తీసుకుంది అన్నారు. ఈ నేపథ్యంలో అన్నదా తలు.. తమ ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునేలా ప్రత్యేక మొబైల్ యాప్న అమలు చేయనున్నారు. ఈ విధానం తో యూరియా పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులయూరియాను రైతులకు ఓకేసారి కాకుండా విడతల వారీగా సరఫరా చేయనున్నారని ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు రెండు విడతల్లో.. ఐదు నుంచి 20 ఎకరాల భూమి ఉన్న అన్న దాతలు మూడు విడతల్లో, 20 ఎకరాలకు మించిన భూమి ఉన్న రైతులు నాలుగు విడతల్లో యూరి యాను బుక్ చేసుకొని తీసుకెళ్లాల్సి ఉంటుందని అన్నారు దీని ద్వారా రైతులకు సమయం, శ్రమ రెండు ఆదా కానున్నాయన్నారు. బుకింగ్ చేసుకున్న యూరియా కేవలం 24 గంటలు మాత్రమే ఉంటుందని ఈ గడువులోగా తీసుకోకపోతే రైతులు మళ్ళీ బుక్ చేసుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. యాప్ ద్వారా యూరియా నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుంది. అక్రమ రవాణా, జరగకుండా ఆప వచ్చును అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చండీ రాణి మండల పంచాయతీ అధికారి సలీం గ్రామ పరిపాలన అధికారి లింగయ్య సైదులు కృష్ణ ఏఈఓ క్రాంతి ,పంచా యతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవికి సారె బహూకరణ



**మునగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం లో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ గోదాదేవికి. ధనుర్మాసం సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా. హుజూర్నగర్ కు చెందిన వికాస తరంగిణి శాఖ అధ్యక్షురాలు కొత్త కళావతి ఆధ్వర్యంలో శనివారం శ్రీ గోదాదేవి అమ్మవారికి అంగరంగ వైభవంగా పూలు పళ్ళు వస్త్రాలతో సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు, సత్యనారాయణ మాటాడుతూ. ఇటీవల కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏటా తన ఆధ్వర్యంలో జరిగే పేదలకు ఉచిత వస్త్రదాన కార్యక్రమం లో భాగంగా ఈ వికాస తరంగిణి వారిని గ్రామానికి ఆహ్వానించిన సందర్భంగా నాడు ఈ దేవాలయ విశిష్టతను వారికి తెలుపగా వారు ధనుర్మాసంలో జరిగే గోదాదేవి కళ్యాణాన్ని పురస్కరించుకొని. నేడు అమ్మవారికి సారే సమర్పించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమం లో. దేవాలయ చైర్మన్ మధుసూదన్ రావు ఆలయ ప్రధాన అర్చకులు ముడింబై శేషాచార్యులు లవకుశ చార్యులు వికాసతరంగిణి సభ్యులు కలకుంట్ల మాదవి గరిణె భారతమ్మ అట్లూరిమంజుల ఆలేటి లక్ష్మి విజయ సుజాత విజయారెడ్డి శారదా భవానీ అరుణ కుమారి కళావతి ఉమ పిచ్చమ్మ పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ



చిలుకూరు, మేజర్ న్యూస్ః శాంతి, కరుణ, ఐక్యత కోసం డిసెంబర్ 21న హార్ట్ ఫుల్ నెస్ ధ్యానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా చిలుకూరు ఎమ్మార్వో ధ్రువ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కార్యాలయంలో ప్రపంచ దినోత్సవం పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, జడ్పీ హైస్కూల్, గ్రామపంచాయతీ, పశువైద్యశాల కార్యాలయాల్లో పోస్టర్లను కరపత్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్, సిసి శివరాం ప్రసాద్, ప్రశిక్షకులు కే ఎల్ ఎన్ ఆచార్యులు, అభ్యసిలు కస్తూరి రాములు, పుట్టపాక అంజయ్య పాల్గొన్నారు.

## నూతన ఎన్నికైన సర్పంచులకు సన్మానం



**హాలియా, మేజర్ న్యూస్ః** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, హాలియా పట్టణంలోని రామాలయం నుండి లక్ష్మీ నరసింహ గార్డెన్ వరకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ నిర్వహించారు, అనంతరం తెలంగాణ తల్లి, అంబే ద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు, వీరితో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ నాయక్, కంచర్ల భూపాల్ రెడ్డి, మాజి ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి, మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. త్రిపురారం మండల కేంద్రం అయిన సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు ప్రత్యేకంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగినది, . ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కారు గుర్తు లేకుండానే 40 శాతానికి పైగా సర్పంచులను గెలుచుకున్నామని వచ్చే ఎన్నికలు పార్టీ గుర్తుతో జరిగేవి కాబట్టి కాంగ్రెస్ పార్టీని కారు తొక్కు కుంటూ పోతుందని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేస్తున్నారని పాలనను గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పోలీసులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుల కంటే ఎక్కువగా పని చేస్తున్నారని ఈ నియోజకవర్గానికి చెందిన పెద్ద నాయకులు, జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఉన్నప్పటికీ గడిచిన రెండు సంవత్సరాలలో మేం అధికారంలో ఉన్నప్పుడు శంకుస్థాపన చేసిన పనులే తప్ప ఒక్క అభివృద్ధి పని గాని కొత్తగా శంకుస్థాపన చేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకుందని అక్రమ కేసులతో ఎన్ని రోజులు పాలన కొనసాగించలేరని వచ్చే ఎన్నికల్లో పూర్తిగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెపారని జగదీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నూతన హంగులతో కొంపెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

**రూ.2 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు**

**ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు పూర్తి**

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఈ నెల 22న గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక వర్గం పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా మండలంలోని కొంపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నూతన హంగులతో సర్వాంగ సుందరంగా తయారు అయింది. దాదాపు రూ.2 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామ పాలనను మరింత ప్రజలకు చేరువ చేయనున్నాయనీ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి నూతన రంగుల పనులు,కార్యాలయం చుట్టూ 120 ట్రిప్పుల మట్టి పోసి చదును చేసి చేశారు. ఒక సైడు ప్రహరీ గోడ నిర్మించారు. ప్రతి రూంలో మ్యాట్లు వేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. గ్రామ పాలన అధికారికి, గ్రామపోలీసు అధికారికికూర్చోవడానికి ప్రత్యేకమైనరూములు ఏర్పాటు చేశారు. వారికి టేబుల్,చైర్లు అందుబాటులో ఉంచారు. అంతర్గతంగా మెరుగైన లైటింగ్, సిబ్బందికి అవసరమైన వసతులు, ప్రజలు తమ సమస్యలు నేరుగా తెలియజేసేందుకు అనువైన ఏర్పాట్లు చేశారు. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయం ఒక ప్రజా సేవా కేంద్రంగా మరింత ప్రభావవంతంగా మారనుం దని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.ఈ అభివృద్ధి పనులు గ్రామ ఉపసర్పంచ్ వెదిరే విజయేందర్ రెడ్డి పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేశారు. పనుల అమలులో పారదర్శకత, వేగం కనిపించాయని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యాలయ వాతావరణం ఎంతో కీలకమని, అందుకు అనుగుణంగా ఈ మార్పులు ఉపయోగపడతాయని వారు తెలుపుతున్నారు.ఇదే క్రమంలో ఈ నెల 22న గ్రామ పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. నూతనంగా ముస్తాబైన కార్యా లయంలో పాలక వర్గం బాధ్యతలు స్వీకరించడం గ్రామానికి ఒక కొత్త ఆరంభం గా నిలవనుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.శనివారం గ్రామ సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ,గ్రామస్తులతో కలిసి గ్రామ ఉప సర్పంచ్ కు వెదిరే విజేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి హర్షం వ్యక్తం చేశారు.

# నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ లో ని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి టాస్క్ ఆధ్వర్యంలో శనివారం బీటెక్ శనివారంకంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ , ఎలక్ట్రానిక్స్, మరియు ఎలక్ట్రికల్ మూడవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినులకు, టాస్క్ నిపుణులు ఎం. వెంకటేష్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులలో విద్యార్థి నులకు పోటీ పరీక్షలలో అప్టిట్యూడ్ మరియు రీజనింగ్ ఏవిధంగా ఉపయోగ పడుతుందో ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో విద్యార్థినులు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడు మాత్రమే ఉన్నత ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, విభగాదిపతి స్రవంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరా వ్యవస్థను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలి



మోత్కూర్, మేజర్ న్యూస్: ఎరువుల సరఫరా వ్యవస్థను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని తహశీల్దార్ జ్యోతి, సిఐ సి వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి వి కీర్తి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ (యూరియా, ఎరువుల బుకింగ్ యాప్) అమలుపై అవగాహన,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారదర్శకతతో కూడిన విధానాన్ని పాటించాలని సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఎరువుల డీలర్ షాపు వద్ద ఒక వ్యవసాయ విస్తరణ అధికారి గాని, పంచాయతీ కార్యదర్శి గాని,ఫీల్డ్ అసిస్టెంట్‌ను గాని కేటాయించి, రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను తప్పనిసరిగా వినియోగింపచేయడం, మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించడం, రైతుల వివరాలను నమోదు చేసి ఎరువుల బుకింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించుటకు విధులు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో కేటాయించిన సిబ్బందికి యాప్ వినియోగ విధానం, రైతుల ఆధార్, భూ వివరాల నమోదు, ఎరువుల బుకింగ్, సరఫరా ప్రక్రియ, డీలర్ స్థాయిలో పాటించవలసిన నిబంధనలు, అలాగే ప్రభుత్వ ఆదేశాల అమలు తీరుపై సమగ్ర శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరిగి, నిల్వల దుర్వినియోగం నివారించబడుతుందని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే సమయానికి ఎరువులు అందేలా చూడాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సంతోష్ యాదవ్ ఆర్థిక సాయం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పుప్పాల యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల కొరకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సానుభూతి వ్యక్తపరచిన ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ఆయన వెంట వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి వైద్యులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్ ని పరిశీలించి ల్యాబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు వారి పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు.వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు తగిన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయాలని సూచించారు.

# విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్టు

కోదాడ,మేజర్ న్యూస్:



పి ఎం సి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ లో శనివారం నాడు, శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తెలంగాణ మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. కోదాడ మండల మాథ్స్ టాలెంట్ టెస్టులో ఇంగ్లీష్ మీడియంలో నల్లగొండ గూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులు కె ఉష, కీర్తి, సర్వర్గ, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కె పూజ శ్రీ,తెలుగు మీడియం లో పిఎం శ్రీ కోదాడ బాలు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కనకమహాలక్ష్మి , కె సంతోష్ లు ర్యాంకులు సాధించినట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థులలో పోటీ పరీక్షా సామర్థ్యాలు మెరుగుపడతాయని తెలిపారు.కార్యక్రమ నిర్వాహకులును, విజేతలను అభినందించినారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయులు,ఫోరం ఉపాధ్యాయులు మోతిలాల్, జీవని , రామ్మోహన్ రావు కే .పాండురంగ చారి, వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత ప్రతిభ పరీక్ష విజయవంతం



**ఆలేరు, మేజర్ న్యూస్:** తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ఆలేరు మండలంలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షను విజయవంతంగా నిర్వహించారు.ఈ పరీక్షకు మండలంలోని అన్ని పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు హాజరయ్యారు.పాఠశాల స్థాయి పరీక్షల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులు ఈ మండల స్థాయి పరీక్ష రాశారు.ఈ పరీక్షలో మొదటి స్థానం రేష్మ (షారాజీపేట),ద్వితీయ స్థానం మనోజ్ కుమార్ (ఆలేరు),తృతీయ స్థానం సృజన (ఆలేరు బాలికల జి. లిఖిత),పి.సంజన (కొలనుపాక) సాధించారు.అదేవిధంగా ఆలేరు మైనారిటీ గురుకులం నుండి ఎండి.సనా, ఎండి.సాన్య లు తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షురాలు సంధ్య,అధ్యక్షులు జ్యోతుల పరేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి జి.రీష్మ రెడ్డి,గణిత ఉపాధ్యాయులు శ్వేత బిందు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మండల విద్యాధికారి శ్రీమతి లక్ష్మీ,ఆలేరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజు,తెలంగాణ గణిత ఫోరం వ్యవస్థాపకులు పసుపులేటి నరేంద్ర స్వామి గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పుప్పాల యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నరసింహారెడ్డి మృతదేహానికి పూలమాల అర్పించి మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి పల్లకీ సేవా, నగర సంకీర్తన

**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ధనుర్మాసం పురస్కరించుకొని గోదాదేవి ఆండాలు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం నగర సంకీర్తన గ్రామంలో ప్రధాన వీధులలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి పురాతన దేవాలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి రామాలయం రేణుక ఎల్లమ్మ ఆలయాల గుండా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు అక్కడినుండి వికాస్ ఫంక్షన్ హాల్ వరకు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాలు కొనసాగాయి ఈ కార్యక్రమాలు ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు నిత్యానందం, రామాలయ అర్చకులు జెల్లా నిరంజన్, రామన్నపేట చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆంజనేయ స్వామి ఆలయ భజన మండలి భక్త బృందం గ్రామ మహిళలు చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ధనుర్మాసం ఎంతో పవిత్రమైన మాసమని దైవానికి ఇష్టమైన మాసమని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉదయం సాయంత్రం దీపారాధన చేస్తూ ఆలయాల సందర్శన భగవంతుని దర్శనాలు ఎంతో శ్రేష్టమని ఆ రకంగా దైవ



కార్యక్రమాలు నిర్వహించాలని ఈ గ్రామంలో గోదాదేవి పల్లకి సేవ నిర్వహించడం ఈ గ్రామానికి ఎంతో శ్రేష్టమని ఆ అమ్మవారి కృపా కటాక్షములు ఈ గ్రామ ప్రజల పైన పాడి పంటల పైన ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగజేస్తుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి మాల ధరలు ఆంజనేయ స్వామి భక్త బృందం సీతారామచంద్రస్వామి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘన సన్మానం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నార్కట్ పల్లి పట్టణశాఖ అధ్యక్షులు రాధారపు దేవయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలుపొందిన జేరి పోతుల భరత్ ఆహ్వానించి, కుమ్మర్లందరూ ఘనంగా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాధారపు బిక్షపతి, మండల అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధారపు రమేష్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి నాగరాజు, మాజీ ఎంపీటీసీ రాధారపు విజయలక్ష్మి, రాధారపు ఇందిర, కమిటీ సభ్యులు రాధారపు యాదగిరి, నరుకుడు పిందెల నరసింహ, రాధారపు వెంకటయ్య, బండారు సత్యనారాయణ, నిమ్మనగోటి శివశంకర్, రాధారపు సైదులు, రాధారపు దశరథ, రాధారపు వీరస్వామి, పెనిమల్ల ఆంజనేయులు, గంగాధరి మధు, గంగాధరి కృష్ణయ్య, రాధారపు సత్యనారాయణ, పోతుగంటి యాదయ్య, బండారు పవన్ కళ్యాణ్, రాధారపు భరత్, రాధారపు భాను పాల్గొన్నారు.

## విద్యార్థికి 25,000 ఆర్థిక సహాయం



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు పట్టణానికి చెందిన సంఘమిత్ర సేవా సంస్థ చైర్మన్ బొట్ల సంపత్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని సామాజిక సేవతో మిళితం చేస్తూ,ఉన్నత విద్య అభ్యసిస్తున్న బండ అశ్వినికి రూ. 25,000/- ల ఆర్థిక సహాయం అందజేయడం విశేషం. ఈ సందర్భంగా బొట్ల సంపత్ మాట్లాడుతూ సంఘమిత్ర సేవా సంస్థ ప్రధానంగా విద్య,ఉపాధి,వైద్యం రంగాలలో సేవలందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించడమే సంస్థ ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం సంఘమిత్ర జిల్లా కోఆర్డినేటర్ కంతుల శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తునికి దశరథ, ఎగ్గిడి సంపత్,బందెల సుభాష్,వడ్డెమన్ నరేందర్,భాను ప్రకాష్,పల్లె మహేష్, సంగి నాగరాజు పాల్గొని బొట్ల సంపత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు సేవా భావానికి ప్రతీకగా నిలిచాయని స్థానికులు ప్రశంసించారు.

## ఫర్టిలైజర్ యాప్ ద్వారానే యూరియా కొనుగోలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఫర్టిలైజర్ యాప్ ద్వారానే యూరియా కొనుగోలు జరుగుతుందని కొంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా కొనుగోలుకు స్లాట్ బుకింగ్ ప్రారంభించిన సందర్భంగా మండల కేంద్రంలోనీ శ్రీనివాస ట్రేడర్స్ లో రైతులకు యూరియా స్లాట్ బుకింగ్ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఇప్పటి నుండి ప్రతి ఒక్క రైతు స్మార్ట్ ఫోన్ లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ద్వారా మాత్రమే యూరియాను స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు చేసుకోగలరని, లేనియెడల యూరియాను అమ్మబడదని తెలిపారు .స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటల లోపు యూరియాను తీసుకెళ్లడం వీలవుతుందన్నారు. ప్రతి ఒక్క రైతుకి తమకు ఉన్న భూమి ప్రకారం, వేసిన పంటకు అనుగుణంగా యూరియాను కేటాయించడం జరుగుతుం దన్నారు. కావున రైతులందరూ తమ యొక్క పంటలను ఏఈఓ వద్ద నమోదు చేయించుకొని అవసరమున్న మేరకు మాత్రమే యూరియాని యాప్ ద్వారా బుక్ చేసుకుని తీసుకువెళ్ల గలరని తెలిపారు. మండలానికి సరిపోయేంత యూరియా అందుబాటులోనే ఉందని పేర్కొన్నారు. ఆయన వెంట శ్రీనివాస ట్రేడర్స్ యజమాని శ్రీకాంత రైతులు ఉన్నారు.

## సర్పంచ్ గా గెలుపొందిన సైదేశ్వరరావుకు సన్మానం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన అద్దంకి సైదేశ్వరరావు ద్వితీయ సారి గెలుపొందడం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం శాలువా, పూలమాలలతో సర్పంచ్ సైదేశ్వరరావును ఘనంగా సన్మానంచడం జరిగింది. కార్యక్రమంలో పిల్లుట్ల వీరస్వామి,అద్దంకి శ్రీనివాస్, పిల్లుట్ల రవికుమార్, నరసింహారావు పాల్గొన్నారు.

## వైభవంగా సెమీ క్రిస్మస్ సంబరాలు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** శనివారం రోజున గుర్రంపోడ్ మండలం కేంద్రంలోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రంపోడ్ సర్పంచ్ జాల యాదయ్య క్రిస్మస్ కేక్ కట్ చేసి సెలెబ్రేషన్స్ ప్రారంభించారు. చిన్నారులు శాంట క్లాస్ వేషధారణలలో ఉత్సాహన్ని నింపారు. వివిధ నృత్యాలతో అలరించారు, యేసుక్రీస్తు పుట్టుకను గురించిన ఉపాధ్యాయుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సర్పంచి జాల యాదయ్య మాట్లాడుతూ, యేసుక్రీస్తు బోధలు ప్రజలకు ఎంతో ఆదర్శమని, నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమించుమని చెప్పిన యేసు వాక్యాలు మానవ జీవన విధానానికి, శాంతి సమాధానానికి ప్రతీకలు అని అన్నారు. ఆ యేసు ప్రభువు అందరికి ఆయురారోగ్యాలు ప్రసాధించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కడారి స్వామి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, పరిమళ, చంద్రకళ, రమాదేవి జిని, హసీనా, దివ్య, జ్యోతి, సుబి, సోనాలి, దివ్య, అఖిల, రేణుక, నవీన్ విద్యారర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్ఆర్‌పి ధర కంటే ఎక్కువ వసూలు చేయడం నేరం



**మునుగోడు,మేజర్ న్యూస్:** గరిష్ఠ చిల్లర ధర(ఎమ్ఆర్ పి) కంటే ఎక్కువ వసూలు చేయడం నేరం అని వినియోగదారుల వ్యవహారాలు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యాపార,వాణిజ్య సంస్థ ఐనా సరే గరిష్ట చిల్లర ధర కంటే అధికంగా వసూలు చేస్తే ఆయా సంస్థలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే హక్కు ప్రతి పౌరునికి ఉందని చెప్పారు. వినియోగదారులను మోసం చేసే వ్యాపారులకు జరిమానాతో పాటు అవసరమైతే శిక్ష కూడా విధించే అవకాశం లేకపోలేదని వివరించారు.

## ఆలేరు మున్సిపాలిటీలో గ్రేడ్-3 మున్సిపల్ కమిషనర్ ట్రైనింగ్



**ఆలేరు, మేజర్ న్యూస్:** సిడిఎంఎ ఆదేశాల మేరకు గ్రూప్%-%2 ద్వారా మున్సిపల్ కమిషనర్ గ్రేడ్%-%3గా ఎంపికైన జి.సాయి కృష్ణారెడ్డి ని ట్రైనింగ్ నిమిత్తం ఆలేరు మున్సిపాలిటీకి కేటాయించడం జరిగింది. ఈ ట్రైనింగ్‌లో భాగంగా మున్సిపాలిటీలోని అన్ని విభాగాల పనితీరు గురించి మేనేజర్,టౌన్ ప్లానింగ్ అధికారి,మున్సిపల్ ఏఈ తో కలిసి మున్సిపల్ పరిపాలనపై అవగాహన కల్పించారు. తదుపరి మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు,బహదూర్‌పేటలోని పెద్ద చెరువు సుందరీకరణ పనులు,అమృత్ 2.0 వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పనుల పురోగతి,నాణ్యతపై వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్,వార్డ్ ఆఫీసర్ ఆర్.పవన్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యాప్‌పై విస్తృత అవగాహన

**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పరిపాలన అధికారులు, ఏఈఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక ఫర్టిలైజర్ యాప్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంచడం,గత సీజన్‌లో యూరియా పంపిణీలో ఎదురైన ఇబ్బందులను నివారించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,తహసిల్దార్ ఆంజనేయులు,ఆలేరు ఎస్‌హెచ్‌ఓ లు హాజరయ్యారు కాగా,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డిసెంబర్ 22వ తేదీ నుంచి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి రానుందని,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని తెలిపారు.రైతులు ఈ యాప్‌ను ఎలా వినియోగించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు.అలాగే తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పరిపాలన అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో ప్రతి రైతుకు యాప్ ద్వారా యూరియా కొనుగోలు విధానాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.మరియు ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ గ్రామాల్లో రైతులకు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని,యాప్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు.అలాగే మండలంలోని 10 ఎరువుల దుకాణాలకు వాలంటరీలుగా వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ పరిపాలన అధికారులు,పంచాయతీ కార్యదర్శులను నియమించారు.ఈ వాలంటీర్లు దుకాణాలకు వచ్చే రైతులకు యాప్‌ను సద్వినియోగం చేసుకునే విధానాన్ని తెలియజేసి,యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన మహాదేవపూర్ నూతన పాలకవర్గం



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని మహాదేవపూర్ గ్రామ నూతన పాలకవర్గం శనివారం నూతన సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు హైదరాబాదులోని భువనగిరి ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల రమేష్,చెవుల భవాని కర్ణాకర్ రెడ్డి,మునిగాల నాగమణి జంగయ్య, మునిగాల కృష్ణ,వెంగళ రాశేఖర్ రెడ్డి,దండెం జహంగీర్ పాలకవర్గ సభ్యులు,శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ కావడపు శివారెడ్డి,గాండ్ల నాగేష్,మునిగల కొండల్ ధర్మకర్తలు కందాడి భూపాల్ రెడ్డి,వెంగళ భూపాల్ రెడ్డి,మునిగాల సంజీవ,మునిగాల జగన్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండల పరిధిలోని రహీంఖాన్ గూడెంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని రావుల మనస్వి కన్నెస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## వెదిరే విజేందర్ రెడ్డికి వ్యాపార వేత్తలు ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని కొంపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికైన వెదిరే విజేందర్ రెడ్డికి వివిధ రంగాలలో స్థిరపడ్డ ప్రముఖ వ్యాపార వేత్తలు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యాపార వేత్తలు మాట్లాడుతూ వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి, విజేందర్ రెడ్డి లు గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నందుకు గ్రామ ప్రజలు ఆదరించి ఉప సర్పంచ్‌గా పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, సమస్యలను పరిష్కరించడంలో వెదిరే బ్రదర్స్ కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలతో కలిసి మరింత సమర్థంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. సన్మానించిన వారిలో వ్యాపారవేత్తలు పాల్వాయి ఆనంద రెడ్డి, అనిల్ రెడ్డి, రాజేష్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,గ్రామ యువకులు సంకు శంకర్ భాజా మనోజ్ లు ఉన్నారు.

## మలిదశ ఉద్యమకారుడు అనగంటి కృష్ణకి ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని పలివెల గ్రామం 3 వార్డు సభ్యుడిగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు.శనివారం మండల కేంద్రంలో మలిదశ ఉద్యమకారుడు ఆనగంటి కృష్ణకు ఉద్యమ కారులు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల సాధనలో ఆనగంటి కృష్ణ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.మలిదశ ఉద్యమంలో క్రియాశీలకపాత్ర పోషిస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని ప్రశంసించారు. అనంతరం అనగంటి కృష్ణ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా, అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.సన్మానించిన వారిలో ఉద్యమ కారుల పోరం దక్షిణ తెలంగాణ కన్వీనర్ తోట నరసింహ చారి, వెలుతురు పత్రిక చీఫ్ ఎడిటర్ బక్క యాదయ్య, మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, హరిత విప్లవం చీఫ్ ఎడిటర్ జీడిమెట్ల రవీందర్, మాజీ సర్పంచ్ జక్కలి లోకేష్ యాదవ్ లు ఉన్నారు.

## యూరియా బుకింగ్ కొరకు ఫెర్టిలైజర్ యాప్



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** రైతులకు యూరియా కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అవలంబిస్తుంది. అందులో భాగంగా స్మార్ట్ ఫోన్ ద్వారా ఫెర్టిలైజర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని యూరియాను బుక్ చేసుకోవాలని తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వర్ రావు తెలిపారు. శనివారం తొండ క్లస్టర్లో ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు ప్లే స్టోర్ ద్వారా ఫెర్టిలైజర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని యూరియాను బుక్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటరెడ్డి, ఫెర్టిలైజర్ షాప్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సునీత జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ బదరిల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్యన్ సెక్రెటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్ రెడ్డి, నాయకులు యెల్గూరి రాంబాబు గౌడ్, దేశగాని శీనివాస్ గౌడ్, మన్నె మధు, బంటు సందీప్ తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్, సారంగుల కరుణశ్రీ, కల్లేపల్లి మహేశ్వరి, విజయ, పద్మ, రమ, నస్రీన్, స్వాతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ యువ నాయకుడు ఎలక హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి జన్మదినంసందర్భంగా చివ్వేంల మండలం తిమ్మాపురం గ్రామంలో సుమారు 50మంది అయ్యప్ప మాలదరణస్వాములకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్ వల్లపు దాసు జానయ్య ఉపసర్పంచ్ స్టాలిన్, వార్డు మెంబర్లు ముప్పాని జానకి రెడ్డి, నెమ్మాది సునిలా వినోద్ కుమార్, గుండారపు జ్యోతి, ముప్పాని జాన్ రెడ్డి, షేక్ అయుబ్, కొమ్ము సైదులు, నెమ్మాది జానకమ్మ శ్రీను, ఎస్ ఫౌండేషన్ సభ్యులు మాదం శెట్టి వీరన్న, చిన్న హరీష్ తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేట పట్టణం 14వ వార్డు టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మహ్మద్ జాకీర్ (స్నేహ హాస్పిటల్) ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ఆసుపత్రులలో రోగుల సమక్షంలో కేక్ కట్ చేసి.. వారికీ పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాషా, శివ, సుమన్ నాయక్, నాగరాజు పృధ్వి, మంజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ గా సామ శిరీష రెడ్డి

**నార్కట్ పల్లి,మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ ఉత్కంఠల మధ్య ఉపసర్పంచ్ ఎన్నిక జరిగింది.14వ వార్డు సభ్యులు నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా సామ శిరీష రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ ఉప సర్పంచ్ కు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో స్థానిక సి.ఐ రవి, నార్కట్ పల్లి దగ్గుల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

